నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 4: కామారెడ్డిలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని 25వ నెంబర్ గదిలో నిర్వహిస్తున్నామని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రధాన సమావేశమందిరానికి బదులుగా 25వ నెంబర్ గదిలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి రావాలని తెలిపారు. 12వ తేదిన యాదావిధిగా గతంలో కొనసాగించిన సమావేశ మందిరంలో నిర్వహిస్తామని తెలిపారు.



ప్లీజ్.. ఒక్క ఛాన్స్!

కామారెడ్డి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్లీజ్ ఒక్క ఛాన్స్ అంటూ జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ కోసం ప్రధాన పార్టీల్లో ఆశావహుల మధ్య పోటీ నెలకొంటుంది. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు బ్యాంక్ ఉండడంతో ఈ ఎన్నికల్లో ఎలాగైన గెలువచ్చని పలువురు ఆశావహులు భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైన టికెట్ సాధించేందుకు పలువురు నేతలు టికెట్ రేసులో ఉంటున్నారు. టికెట్ తెచ్చుకునేందుకు పార్టీ పెద్దల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ టికెట్ కోసం డిమాండ్ నెలకొంటుంది. అయినప్పటికీ పార్టీ నుంచి నలుగురు నేతలు టికెట్ కోసం అధిష్ఠానానికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. బీఆర్ఎస్‌లో సిట్టింగ్ ఎంపీ ఉన్నప్పటికీ పలువురు నేతలు సైతం ఈసారి తమకు చాన్స్ ఇవ్వాలంటూ టికెట్‌ను ఆశిస్తున్నారు. ఇక బీజేపీలో పది మందికి పైగానే టికెట్ కోసం పోటీ పడుతున్నారు. బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపేందుకు మూడు పార్టీలు వ్యూహ రచన చేస్తుండగా పలువురు నాయకులు తమ కంటే తమకే టికెట్లు ఇవ్వాలంటూ పార్టీ నేతలను అభ్యర్థిస్తున్నారు. అయితే ప్రధాన మూడు పార్టీల్లో టికెట్ల కోసం ఆశావహుల నుంచి డిమాండ్ వస్తుండడంతో ఆయా పార్టీలు గెలుపు గుర్రాలపై రహస్య సర్వేలు చేయిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చసాగుతోంది.

- జహీరాబాద్ ఎంపీ సీటు కోసం ప్రధాన పార్టీల పోటాపోటీ
- టికెట్ రేసులో పలువురు నేతలు
- కాంగ్రెస్ నుంచి ముగ్గురు నేతలకు పైగా దరఖాస్తులు
- బీజేపీలో పది మందికి పైగానే ఆశిస్తున్న టికెట్
- బీఆర్ఎస్‌లోనూ నలుగురు నేతలు టికెట్ కోసం పోటీ
- ఎంపీ అభ్యర్థిత్వం కోసం ఆశావహుల తీవ్ర ప్రయత్నాలు
- గెలుపు గుర్రాల కోసం పార్టీల రహస్య సర్వేలు

కాంగ్రెస్ టికెట్ రేసులో నలుగురు నేతలు

జహీరాబాద్ పార్లమెంట్‌కు కంచుకోటగా ఉన్న కాంగ్రెస్ గత పది సంవత్సరాలుగా పట్టు కోల్పోయింది. ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో జహీరాబాద్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేసి పూర్వ వైభవాన్ని పొందేందుకు కసరత్తు చేస్తోంది. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ సీట్లను సాధించి అధికారాన్ని చేజిక్కించుకుంది. అయితే జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాలుగు సీట్లను దక్కించుకుని మెజార్టీలో ఉంది. ఈ నేపథ్యంలో జహీరాబాద్ ఎంపీ టికెట్ ఎవరికి దక్కుతుందోనని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. అయితే మాజీ ఎంపీ సురేష్ షెట్కార్‌తో పాటు మరో ముగ్గురు నేతలు టికెట్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల అధిష్ఠానం ఎంపీ టికెట్‌ల కోసం ఆవావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, ఎస్ఆర్ఐ ఉజ్వల్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు దరఖాస్తులు చేసినట్లు తెలిసింది. కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్ పేరును ప్రతిపాదిస్తూ అధిష్ఠానానికి నివేదించారు. అయితే కాంగ్రెస్ సైతం గెలిచే అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీ పరంగా రహస్య సర్వే చేయిస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకునేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే ఈ లోక్‌సభ స్థానానికి ఇన్‌చార్జీని సైతం నియమించింది. బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి జహీరాబాద్‌కు ఇన్‌చార్జీగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికలపై కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ప్రత్యేక దృష్టి సారించింది. మెజార్టీ సీట్లను సాధించి అధికారంలోకి రావాలని ఆలోచనలో ఉంది. ఇటీవల హైదరాబాద్‌లో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంతో పాటు ఇంద్రవెల్లిలో బహిరంగ సభను నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీంలోనే రెండింటిని ఇప్పటికే అమలు చేశారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చే సమయానికి మిగతా హామీలన్నీ నెరవేర్చి ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

బీఆర్ఎస్ టికెట్ ఎవరికో..

జహీరాబాద్ సిట్టింగ్ ఎంపీగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీబీ పాటిల్ ప్రస్తుతం కొనసాగుతున్నాడు. మరో నెల రోజుల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ టికెట్ బీఆర్ఎస్ ఎవరికి ఇస్తదనేది పార్టీ వర్గాల్లోనూ చర్చసాగుతోంది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన బీబీ పాటిల్ ఎంపీగా గెలుపొందగా ఈసారి ఆయనకే టికెట్ ఇస్తారా మరెవరికైన టికెట్ ఇస్తారా అనే అంశం చర్చనీయాంశంగా మారింది. 2014 ఇదే స్థానం నుంచి గెలుపొందిన పాటిల్ 2018 లోనూ స్వల్ప ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అయితే నియోజకవర్గంలో ఎంపీపై ప్రజల్లో అసంతృప్తి నెలకొంటుంది. ప్రజలకు పెద్దగా అందుబాటులో ఉండరని ఆయనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని పార్టీలు చేపట్టిన సర్వేల ద్వారా వెల్లడైనట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే బీఆర్ఎస్ జహీరాబాద్ నుంచి పాటిల్‌ను కాకుండా గెలిచే అభ్యర్థులను బరిలో దింపాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా ఉండగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇదే విషయమై ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన జహీరాబాద్ లోక్‌సభ కార్యకర్తల సమావేశంలోనూ భాస్కర్‌రెడ్డి పేరు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. అదేవిధంగా కామారెడ్డి నియోజకవర్గంలో ని బీబీపేటకు చెందిన సుభాష్‌రెడ్డి సైతం బీఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్నట్లు పార్టీవర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ఎవరి వైపు మొగ్గు చూపు తుందో చూడాలి.

బీజేపీలో పది మందికిపైగానే ఆశావహులు

జహీరాబాద్ ఎంపీ టికెట్ కోసం బీజేపీలో ఆశిస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం పది మంది ముఖ్యనేతలు జహీరాబాద్ ఎంపీ టికెట్‌ను ఆశిస్తున్నారు. ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇటీవల పోటీ చేసి ఓటమి పాలైన వడ్డెపల్లి సుభాష్‌రెడ్డి ఎంపీ కోసం పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన బీజేపీలో చేరేటప్పుడు ఎల్లారెడ్డి అసెంబ్లీతో పాటు ఎంపీ టికెట్ ఇస్తామని పార్టీ హామీ ఇచ్చినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. అదేవిధంగా తాడ్వాయి మండలానికి చెందిన ప్రముఖ సైంటిస్ట్ సామాజిక సేవచేసే పైడి ఎల్లారెడ్డి సైతం జహీరాబాద్ ఎంపీ టికెట్‌కై తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన పార్లమెంట్ పరిధిలో బీజేపీ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఆర్ఎస్ఎస్ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉండగా రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకుల ను కలుస్తు వస్తున్నారు. మాజీ జిల్లా అధ్యక్షుడు గతంలో జహీరాబాద్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన బాణాల లక్ష్మారెడ్డి సైతం టికెట్ ఆశిస్తున్నారు. దశాబ్దాలుగా ఆయన పార్టీలో కొనసాగుతున్నారు. ఈసారి టికెట్ తనకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బోధన్ టికెట్ ఆశించి భంగపడ్డ మేడపాటి ప్రకాష్‌రెడ్డి సైతం టికెట్‌ను ఆశిస్తున్నాడు. టికెట్ కోసం ప్రకాష్‌రెడ్డి జాతీయ నేతలను కలుస్తూ వస్తున్నాడు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీ ఆలె నరేందర్‌రెడ్డి తనయుడు భాస్కర్‌తో పాటు పైలా కృష్ణారెడ్డి, రచనారెడ్డి, రాంసింగ్, సోమాయప్ప స్వామిజీలు సైతం జహీరాబాద్ ఎంపీ టికెట్ కోసం పోటీ పడుతూ ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. కామారెడ్డికి చెందిన చక్రవర్తి గౌడ్ తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి బీజేపీ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈయన సైతం జహీరాబాద్ ఎంపీ టికెట్‌ను ఆశిస్తున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి పార్టీ పరంగా టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండడంతో అభ్యర్థిని ఎంపిక చేయడంలో ఆ పార్టీ నాయకత్వానికి సమస్యాత్మకంగా మారనుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

మత్తులో యువత

భిక్కనూరు, ఫిబ్రవరి 4: విద్యార్థులు యుక్త వయస్సులో విద్యా బుద్ధులు నేర్చుకుని ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువతరం ప్రస్తుత కాలంలో ఈజీ మనీకి అలవాటు పడి అడ్డమైన దందాల జోలికి వెళ్తూ తన బంగారు జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు. తమ కుమారుడు తమకు, తమ కుటుంబానికి, గ్రామానికి మంచి పేరును తెస్తాడని ఎన్నో కలలు తల్లిదండ్రులు కంటుంటే నేటి యువతలో చాలా మంది అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మత్తుకు బానిసవుతున్నారు. గతంలో డ్రగ్స్, గంజాయి అంటే పట్టణాల్లోనే ఎక్కువగా వినేది, కానీ రానురానూ పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా గంజాయి భూతం విస్తరించింది. గంజాయి దందా చేస్తున్న వారు ఎక్కువగా పాఠశాల, కళాశాల విద్యార్థులను, యువతను టార్గెట్ చేసుకుని చిన్న, పెద్ద అనే తేడాలు లేకుండా గంజాయికి అలవాటు చేసి వారి దందాను రోజురోజుకూ విస్తరించుకుంటూ చాలా మంది కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు. ఈ గంజాయికి అలవాటు పడిన చాలా మంది యువకులు రోడ్లపై విచిత్రంగా ప్రవర్తించడం, గొడవలకు పాల్పడటం, బైక్‌లు, కార్లను రాష్‌గా నడిపించడంతో పాటుగా ప్రేమ వ్యవహారాలు, తల్లిదండ్రులపై దాడి చేయడం లాంటివి చేస్తున్నారు.

విద్యార్థులు, యువతే లక్ష్యంగా కొనసాగుతున్న దందా

గంజాయి వ్యాపారులు జిల్లా వ్యాప్తంగా పలు పట్టణాల్లో, గ్రామాల్లో కొందరిని మచ్చిగా చేసుకుని వారికి డబ్బులు, విలువైనా బైక్‌లు, సెల్‌ఫోన్‌లను ఆశగా చూపి వారిని ఈ దందాలోకి లాగుతున్నట్లు సమాచారం. ఎవరికి అనుమానం రాకుండా వీరితో పట్టణాలు, గ్రామాల్లో గంజాయిని సరఫరా చేయిస్తూ వారి దందాను విస్తరించుకుంటున్నారు. ముందుగా మధ్యవర్తులుగా ఉండి గంజాయిని సరఫరా చేస్తున్న వారు వారికి ఉన్న పరిచయాలతో పాఠశాల, కళాశాలల విద్యార్థులను, యువతను గంజాయికి కొంచెం కొంచెంగా అలవాటు చేయిస్తున్నారని, ఒక్కసారి అలవాటైతే వారంతంటా వారే వస్తారన్న ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని ఎంచుకున్నట్లు వినికిడి. ఎక్కువగా గంజాయి పొడితో పాటుగా గంజాయి నింపిన సిగరేట్లను, చాక్లెట్లను జిల్లాలో విక్రయిస్తున్నట్లు సమాచారం. గంజాయికి బానిసలుగా మారిన యువకులు వారి శరీరాకృతిలో మార్పు రావడంతో పాటుగా విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు. వీరిని తొలి దశలో గుర్తించిన తల్లిదండ్రులు చికిత్స, కౌన్సెలింగ్‌లు చేయించి పూర్వపుస్థితికి తీసుకురావడానికి అష్టకష్టాలు పడుతున్నారు. గంజాయికి అలవాటు పడిన పిల్లల తల్లిదండ్రులు ఈ విషయాన్ని బయటకు చెప్పుకోలేక, పోలీసులకు చెబితే ఏమవుతుందోనన్న భయంతో మానసికంగా కుంగిపోతున్నారు.

రోడ్లపై గంజాయి బ్యాచ్‌ల హల్‌చల్

స్నేహం ముసుగులో ఒకరినొకరు గంజాయి వ్యసనాన్ని అలవాటు చేసుకుంటున్నారు. ఈ గంజాయి మత్తులో కొందరు యువకులు రోడ్లపై హల్‌చల్ చేస్తున్నారు. యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, చిన్న చిన్న విషయాలను పెద్దవి చేసి రోడ్లపైనే గొడవలు పడి రక్తాలు కారే విధంగా కొట్టుకోవడం, బైక్‌లు, కారులను ఓవర్ స్పీడ్‌తో నడపుతూ హల్‌చల్ చేస్తున్నారు. వీరిని ఎవరైనా అడ్డుకుంటే వారిని తిట్టడంతో పాటుగా చిన్న, పెద్ద మర్యాద లేకుండా దాడులకు పాల్పడుతున్నారు. కొందరైతే రోడ్లపై పడి బోర్లుతూ విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు.

టీ స్టాళ్లు, కల్లు దుకాణాలు, నిర్మానుష్య ప్రాంతాలే అడ్డాలు

గంజాయిని వ్యాపారులు రోజురోజుకూ వారి వ్యాపారాన్ని మూడు దమ్ములు, ఆరు కిక్కులుగా పెంచుకుంటున్నారు. వ్యాపారులు నిత్యం రద్దీగా ఉండే టీ స్టాళ్లు, కల్లు దుకాణాలు లేదంటే నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకున్నట్లు సమాచారం. అక్కడికి మధ్యవర్తులను పిలిపించుకుని క్రయ విక్రయాలు జరుపుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్కడి నుంచి మధ్యవర్తులు రూ.100 నుంచి రూ.వెయ్యి వరకు గంజాయి తాగి వారికి విక్రయిస్తున్నారని వినికిడి.

నియంత్రణకు పోలీసుల ప్రత్యేక కార్యాచరణ

ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా గంజాయి నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అనుమానాలు ఉన్న టీ స్టాళ్లు, కల్లు దుకాణాలపై నిఘా పెంచారు. జిల్లావ్యాప్తంగా అనుమానం ఉన్న దుకాణాలు, టీ స్టాళ్లలో పోలీసులు తనిఖీ చేపడుతున్నారు. గంజాయిని విక్రయించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటుగా గంజాయి కొనుగోలు చేస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు ప్రత్యేక ఫోకస్ పెట్టారు.

అనుమానం వచ్చిన దాకాణాల్లో తనిఖీ చేపట్టాం

● తిరుపయ్య, సీఐ, భిక్కనూరు

ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా.. కొనుగోలు చేసినా వారు ఎంతటివారైనా సహించేది లేదు. ఇప్పటికే భిక్కనూరు సర్కిల్ పరిధిలోని అన్ని పోలీసుస్టేషన్‌లలో తమకు అనుమానం ఉన్న టీ స్టాళ్లు, కల్లు దుకాణాలతో పాటుగా అనుమానిత ఇళ్లలో తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. రోడ్లపై గొడవలు సృష్టిస్తున్న, రోడ్లపై వాహనాలను మితిమీరిన వేగంతో వెళ్త ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నా వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా సర్కిల్ పరిధిలో మత్తుపదార్థాలు విక్రయించినా, సేవించినట్లు గుర్తిస్తే వారి వివరాలను తమకు సమాచారం అందజేసి తమతో సహకరించాలి.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



మాచారెడ్డి, ఫిబ్రవరి 4: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించడానికి ఉదయం నుంచి భారులు తీరారు. కుంకుమార్చన, అభిషేకాలు, హారతులు వంటి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి వారికి వెండితో చేసిన కల్లు, కోర మీసం, ముక్కు పట్టణామాలు వంటివి సమర్పించుకున్నారు. ఒడిబియ్యం వంటి కార్యక్రమాలను చేపట్టారు. సంతానం లేని మహిళలు ప్రాంగణంలో గల అల్లుబండ వట్టి పూజలు చేశారు. అనంతరం సంతానదేవత చుట్టు ప్రదక్షిణలు చేసి పూజలు నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో శ్రీనివాస్, ఆలయ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, అర్చకులు శ్రీనివాసాచార్యులు, పరందమాచార్యులు, నరసింహాచార్యులు, సంజీవాచార్యులు, సిబ్బంది సంతోష్, రాములు సమకూర్చారు.

కిట్లు సరే.. పైసలేవీ?

- ఏళ్లుగా అందని అమ్మఒడి పారితోషికం
- కోట్లలో పేరుకపోయిన బకాయిలు
- జిల్లా వ్యాప్తంగా నాలుగు విడతల పైసల కోసం గర్భిణులు, బాలింతల నిరీక్షణ
- నిధుల లేమితో నీరుగారుతున్న అమ్మఒడి
- మళ్లీ పూర్వస్థితి వచ్చే ప్రమాదం
- నూతన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించేనా?

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 4: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచడం, భ్రూణ హత్యలను నివారించడం కోసం గత ప్రభుత్వం 2017 సంవత్సరంలో కేసీఆర్ కిట్ పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా శిశువుకు అవసరమైన వస్తువులను అందించడంతో పాటు ఆడశిశువు జన్మిస్తే రూ.13 వేలు, మగ శిశువు జన్మిస్తే రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. 2021 ప్రారంభం వరకు పథకం బాగానే నడిచిన ఆ తర్వాత నుంచి ఇప్పటి వరకు గర్భిణులు, బాలింతలకు ఆర్థిక సాయం అందడం లేదు. నిధులు విడుదల చేయకపోవడంతో ప్రతీ జిల్లాలో రూ.కోట్లలో బకాయిలు పేరుకుపోయాయి. ప్రస్తుతం ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పెండింగ్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. 2021 నుంచి కేసీఆర్ కిట్ కింద వస్తువులతో కూడిన బ్యాగును అందజేస్తున్నప్పటికీ ఆర్థిక సాయం మాత్రం విడుదల కావడం లేదు. మొదటి కాన్పుకు సంబంధించి పీఎం మాతృవందన యోజన కింద రూ.5వేల వరకు వస్తుండగా దాని గత ప్రభుత్వం రెండు డెలివరీలకు ఇచ్చేలా పథకాన్ని రూపొందించి సాయాన్ని పెంచింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగడంతో పాటు ఏఎన్‌సీ(యాంటినెంటల్ చెకప్)తో, ఫుల్ ఇమ్యూనైజేషన్ కూడా బాగా పెరిగింది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలు తగ్గిపోయాయి. అయితే మూడేళ్లుగా ఈ పథకం కింద నిధులు విడుదల కాకపోవడంతో మళ్లీ పూర్వస్థితి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం కేసీఆర్ కిట్‌కు బదులుగా పేరు మార్చి ఎంసీహెచ్ కిట్లను అందజేస్తుండగా నిధుల విడుదలపై మాత్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

రూ.కోట్లలో నిధులు పెండింగ్

ఈ పథకం కింద ఆడపిల్ల పుడితే రూ.13వేల చొప్పున, మగ పిల్లాడు పుడితే రూ.12 వేల చొప్పున మూడు నెలల గర్భిణి నుంచి పుట్టిన బిడ్డకు 9 నెలల వరకు అన్ని వ్యాధి నిరోధక టీకాలు వేయించే వరకు నాలుగు దశల్లో నగదును ఖాతాలో జమ చేస్తారు. గర్భిణి ప్రభుత్వ ఆసుపత్రులో గర్భనిర్ధారణ జరిగిన తర్వాత రెండు సార్లు పరీక్షలు చేయించుకున్న తరువాత రూ.3వేల ఖాతాలో జమ చేస్తారు. రెండవ విడత ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే ఆడబిడ్డ అయితే రూ.5000, మగ బిడ్డకు రూ.4000, అలాగే రూ.2000 విలువ చేసే కేసీఆర్ కిట్ అందజేస్తున్నారు. పుట్టిన బిడ్డ మూడు నెలల వయస్సులో అవసరమైన టీకాలు వేయించిన తరువాత రూ.2000, 9 నెలల తరువాత టీకాలు వేయిస్తే మరో రూ.3 వేలు ఖాతాలో జమ చేస్తారు. మొదటి నుంచి వెంట వెంటనే కాకుండా విడతల వారీగా నగదు బదిలీచేసేవారు. ప్రస్తుతం ఈ నిధులను ఏళ్ల నుంచి విడుదల చేయకపోవడంతో కోట్లలో నిధులు పెండింగ్‌లోనే ఉన్నాయి. 2021లో జన్మించిన శిశువు ప్రస్తుతం బడికి వెళ్లే దశకు చేరుకున్నప్పటికీ నగదు జమకాక పోవడం గమనార్హం. అయితే కొత్త ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించాలని మహిళలు కోరుతున్నారు.

పూర్వస్థితి వచ్చే ప్రమాదం

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచడం, ప్రసవాలు పెరగడం తద్వారా శిశు మరణాలను తగ్గించడం కోసం ఈ పథకం రూపొందించగా మొదట్లో ప్రభుత్వాసుపత్రులకు వెళ్లడానికి గర్భిణులు జంకారు. ఈ తర్వాత సౌకర్యాలు మెరుగు పడడం, జిల్లాలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రసవాల సంఖ్యలో నెలకు 300ల పైన ప్రసవాలు కేవలం జిల్లా కేంద్ర ఆసుపత్రిలోనే చోటు చేసుకున్నాయి. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్‌హెచ్‌ఎం(నేషనల్ హెల్త్‌మిషన్) కింద భారీగా నిధులు విడుదల చేయడంతో ఒకప్పుడు ప్రైవేట్‌లో ఎక్కువగా ఉండే ప్రసవాలు ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఎక్కువగా జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇందుకు పరోక్షంగా నగదు బదిలీ, కేసీఆర్ కిట్ దోహదం చేశాయి. అయితే మొదట్లో నిధులు విడుదల చేసిన గత ప్రభుత్వం మూడేళ్లగా నిధుల బదిలీని పూర్తిగా ఆపేసింది. ప్రభుత్వం ఇచ్చే సాయం వివిధ దశల్లో ఇవ్వడం వల్ల ఏఎన్‌సీ చెకప్ చేసుకునే వారి సంఖ్య కూడా భారీగా పెరిగింది. ఒకవేళ ఏఎన్‌సీ చెకప్ చేసుకుని ప్రసవం ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెలివరీ మినహా మిగతా అన్నింటికీ మహిళల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యా యి. దీని వల్ల శిశు మరణాలు భారీగా తగ్గిపోయాయి. ప్రస్తుతం కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు ఎక్కువగానే జరుగుతున్నప్పటికీ నగదు బదిలీ లాంటి పథకం ఉండడం వల్ల ఇంకా మెరుగైన వైద్యసేవలు మహిళలు పొందడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే ఎన్‌సీ, ఇమ్యూనైజేషన్‌కు ప్రభుత్వ ఆసుపత్రుల కంటే ప్రైవేట్ ఆసుపత్రులకు మొగ్గుచూపే అవకాశం ఉంది. దీని వల్ల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడడంతో పాటు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలకై ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తుండడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది.

డొంకేశ్వర్‌కు బస్సు నడిపించాలి

డొంకేశ్వర్, ఫిబ్రవరి4: ఆర్మూర్ నుంచి డొంకేశ్వర్ మండల కేంద్రానికి బస్సు సౌకర్యం వెంటనే ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మారంపల్లి గంగాధర్ కోరారు. ఆర్మూర్ నుంచి వన్నెల్(కె) గ్రామం మీదుగా మారంపల్లి, గంగాసముందర్, అన్నారం, సిర్పూర్ గ్రామా లను కలుపుకొని డొంకేశ్వర్ మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించా లన్నారు. డొంకేశ్వర్ మండలానికి 15రోజులుగా బస్సు నడిపించి మధ్యలోనే ఆపివేశారని, మళ్లీ యాథావిధిగా బస్సును పునరుద్దరించాలని ఆర్టీసీ అధికారులను చర్యలు తీసుకోవాలన్నారు.. ఆర్టీసీ అధికారులకు పలుమార్లు బస్సు నడపాలని విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయింది. ఇప్పటి కైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సును నడపాలని అయన కోరారు.

నేటి కేటీఆర్ ప్రోగ్రాం వాయిదా

డిచ్‌పల్లి,ఫిబ్రవరి4: డిచ్‌పల్లి మండల కేంద్రంలో నిజామాబాద్ రూరల్ బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమా వేశం నేడు జరగాల్సి ఉండగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సమయ భావం వలన రద్దు చేసినట్లు మండల బీఆర్‌ఎస్ పార్టీ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు

గాంధీనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

డిచ్‌పల్లి,ఫిబ్రవరి4:మండలంలోని నడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల గాంధీనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరుతు న్నారు. గ్రామంలో అమ్మవారి దేవాలయం ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, నిరుపేదలైన వారికి ఇళ్లు ప్రభుత్వం తరుపున మంజూరు చేయించాలని, అంగన్ వాడీ భవనం నిర్మిం చాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే భూపతి రెడ్డిని గ్రామస్థులు కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు సంతోష్,విజయ్,శ్రీనివాస్, కృష్ణ, యేసు, పాల్గొన్నారు.

ఏర్గట్ల మాజీ సర్పంచ్ భర్త మృతి

ఏర్గట్ల, ఫిబ్రవరి 4:ఏర్గట్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుల్లె లావణ్య భర్త గుల్లె గంగాధర్ ఆదివారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అయన ముంబైలో ఆది వారం మృతి చెందారు. గుల్లె గంగాధర్ బిఆర్‌ఎస్ పార్టీలో మా జీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి చురుగ్గా పని చేశారు.ఈఘటనతో మండల కేంద్రంలో విషాదచాయలు అలు ముకున్నాయి.

అందరి సహకారంతోనే అభివృద్ధి

ధర్పల్లి, ఫిబ్రవరి 4: అందరి సహకారంతోనే గుడితండా గ్రామపంచాయతీని అభివృద్ధి చేశామని తాజామాజీ సర్పంచ్ లింబ్యానాయక్ అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ స ర్పంచ్ లింబ్యానాయక్, ఉపసర్పంచ్ ఎందియానాయక్, వార్డు సభ్యులను గ్రామస్థులు సన్మానించారు. ఈసందర్భంగా లింబ్యానాయక్ మాట్లాడుతూ మొదటిసారిగా గుడితాండ గ్రామపంచాయతీ అయి నప్పటికి తండావాసుల సహకారంతో అభివృద్ధి చేశామన్నారు. రూ.20లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేసుకుని తాండలో సీసీరోడ్లు వేశామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి బాలకృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కారు ద్విచక్ర వాహనం ఢీ..ఒకరి మృతి

బోధన్ రూరల్, ఫిబ్రవరి 4: బోధన్ మండలం చిన్నమావంది-కొప్పర్గ రోడ్డులో ఆదివారం రాత్రి కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన చోటు చేసుకుంది. బిక్‌నెల్లి గ్రామానికి చెందిన సంతోష్ (40) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని బోధన్ రూరల్ ఎస్‌ఐ నాగ్‌నాథ్ తెలిపారు. బిక్‌నెల్లి గ్రామానికి చెందిన సంతోష్ చిన్న మావంది వెళ్లి తిరిగి బిక్‌నెల్లి వైపు తిరిగి వస్తున్నారని పేర్కొ న్నారు. కారు కొప్పర్గ నుంచి నిజామాబాద్ వైపు వెళుతుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిందన్నారు. ఈ ఘటనలో సంతోష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో పంచనామా నిర్వహించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నా మన్నారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుం టున్నామ న్నారు. పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

ఆలయంలో చోరీ

కోటగిరి,ఫిబ్రవరి4: కోటగిరి మండల కేంద్రంలోని అభయ బసవేశ్వర ఆలయంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండిని దొంగలించారు. ఆలయంలో హుండిలో సుమారు 5వేల రూపాయల నగదు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సందీప్ తెలిపారు.

ప్రశాంతంగా గురుకుల కళాశాల ప్రవేశ పరీక్ష



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్సీవో,ప్రిన్సిపాల్

డిచ్‌పల్లి,ఫిబ్రవరి 4:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతి భ కళాశాల ఇంటర్ ప్రవేశాలకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష (సీవోఈ సెట్-2024) ప్రశాంతంగా జరిగింది. నిజామాబాద్ జిల్లాలో 6పరీక్ష కేంద్రా ల్లో ఈ పరీక్ష జరిగిందని ధర్మారం(బి) గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సంగీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్షకు 504 మంది విద్యార్థులు నమో దు చేసుకొగా 494మంది పరీక్ష కు హాజరయ్యారని, 10మంది గైర్హా జరయ్యారని ప్రిన్సిపాల్ తెలి పారు. నిజామాబాద్ 6పరీక్ష కేంద్రాల్లో 2747 మంది విద్యార్థులకు గాను 2659 పరీక్షకు హాజరయ్యారని, ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ధర్మారం(బి)పరీక్ష కేంద్రాన్ని ఆర్సీవో పరి శీలించారు.

7న కబడ్డీ సబ్‌జూనియర్ బాల,బాలికల ఎంపికలు

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 4: సబ్‌జూనియర్ అండర్-16బాలబాలికల కబడ్డీ ఎంపికలు ఈనెల 7వ తేదిన నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఆందియాల లింగయ్య తెలిపారు. ముప్కాల్ మండల కేంద్రంలో ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడకారులు ఉదయం 9.30గంటల వరకు క్రీడామైదానానికి చేరుకోవాలన్నారు. బాలికలు 55కిలోల బరువు ఉండాలని, 20-3-2008సంవత్సరంలో జన్మించి ఉండాలన్నారు. మిగత వివరాల కోసం 9440355999ను సంప్రదించాలని కోరారు.


ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS LLP

ఈనెల 07న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
దేవి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00,11.00,2.00,6.00,9.00
శాంతి 70ఎంఎం - నారాయణగూడ 7.45,9.00

NATTIS ENTERTAINMENTS RELEASE

ఈనెల 09న బ్రహ్మాండమైన విడుదల
సూపర్ స్టార్ రజనీకాంత్ గారు నటించిన





SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 2.00,9.00
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 7.30,9.30
సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00

ACTION-PACKED BLOCKBUSTER నేడే చూడండి



కృష్ణ 70ఎంఎం ఎ/సి - కాటేదాన్ 6.00pm

SUPER HIT నేడే చూడండి



ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.15pm | కృష్ణ 70 - కాటేదాన్ 11.15am

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,6.00
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 6.00,900 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15pm
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 2.15pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 7.15pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.55pm
టివోలి - సికింద్రాబాద్ 2.00pm | లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00pm | తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.15,6.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.55pm | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.30pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.25pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.35pm | ఎం.పి మాల్ - కాచిగూడ 4.50pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.35pm | జిఎస్ఎమ్ - మలక్‌పేట 10.10pm | ఏషియన్ రాధిక - కాప్రా 7.35pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45,7.35 | వెక్టెప్ సత్య - కవాడిగూడ 1.20pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.35pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.00pm | ఐలోకా మాల్ - కూకట్‌పల్లి హై జంక్షన్ 3.40pm | ఎంటెటెర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.10pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 5.15pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.55pm
గలేరియా - పంజాగుట్ట 1.10pm | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 5.05pm | సినిమాస్ - బాలానగర్ 4.45pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 4.35pm | మంత్రామాల్ - అత్తాపూర్ 4.50pm | సినిమాస్ - చందానగర్ 1.55pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.15pm | సుధా - శాలిబండ 5.10pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30pm
పివిఆర్ - ముసారాంబాగ్ 1.25pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 7.35pm | మూవీటైమ్ - అమీర్‌పేట 6.30pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.15pm | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.15pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.35pm | ఏషియన్ సినీమాక్స్ - ఆర్.సి.పురం 10.30pm | మూవీమాక్స్ - మౌలాలి 9.30,3.30,9.30
ఎస్ఏ సోమ - మల్లాపూర్ 7.50pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.15pm

BLOCKBUSTER విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
శ్రీకృష్ణ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30 | ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
లక్ష్మి క.మం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00pm | వెక్టెప్ సత్య - కవాడిగూడ 4.30pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,7.30 | ఐలోకా మాల్ - కూకట్‌పల్లి హై జంక్షన్ 4.15pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.20pm | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.50pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.20pm
గలేరియా - పంజాగుట్ట 10.50pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.05,7.20
ఐకాన్ - హైటెక్‌సిటీ 4.40pm | ఏషియన్ సినీమాక్స్ - ఆర్.సి.పురం 7.35pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35pm
పివిఆర్ - ముసారాంబాగ్ 4.30pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.40pm | ఎంటెటెర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.45pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.40pm | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 9.30pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.20pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.40pm
జిఎస్ఎమ్ - మలక్‌పేట 2.15pm

విజయవంతమైన 4వ వారం



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | BR హైటెక్ - మాదాపూర్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
విమల్ 70ఎంఎం - బాలానగర్ | ముక్తఎ౨లక్ష్మి 70 - శంషాబాద్
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ | VLS శ్రీదేవి 70 - చిలకలగూడ
కుమార్ 70ఎంఎం - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం | వైజయంతి 70 - నాచారం
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | సూపర్ 70 - బాలాపూర్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | శ్రీకృష్ణ 70 - హోలియాబాద్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | శివరంజని 70 - ఇస్నాపూర్
తాళ్ళూరి 70 - ఇసిఐఎల్ | ముఖుంద్ 70 - మేడ్చల్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | జిఎస్ఎమ్ - మలక్‌పేట | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | వెక్టెప్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఐలోకా మాల్ - కూకట్‌పల్లి హై జంక్షన్ | సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
పివిఆర్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - ముసారాంబాగ్ | ఏషియన్ సినీమాక్స్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షో షహెన్‌షా - చింతల్
ఎస్ఏ సోమ - మల్లాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంటెటెర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల

కన్వెన్షన్ జయప్రదం చేయండి

● ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాచకొండ విఘ్నేశ్



వర్సిటీలో విలేకర్లతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకుడు విఘ్నేశ్

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 4: ఫిబ్రవరి 24,25వ తేదీల్లో రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ తెలంగాణ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ బిల్డింగ్ జరుగుతోందని ఈకార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాచకొండ విఘ్నేశ్ ఆదివారం తెలిపారు. వర్సిటీ ఎస్ఎఫ్ఐ సభ్యులతో కలిసి ఆయన యూనివర్సిటీలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ఈ కన్వెన్షన్‌లో రాష్ట్ర యూనివర్సిటీల అభివృద్ధిపై ప్రధాన చర్చ ఉంటోందని తెలిపారు. సమావేశానికి ముఖ్యవక్తలుగా ప్రొ. కోదండరాం, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, పలు వర్సిటీల వైస్ చాన్స్‌లర్లు హాజరవు తున్నారని పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో వర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంధ్య, దినేష్, పవన్, పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశ గడువు పెంపు

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 4: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2023-24 విద్యాసంవత్సరంనకు గాను డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు పరీక్ష ఫీజులు చెల్లించడానికి గడువును ఈ నెల 16 వరకు పొడగించినట్లు మెట్‌పల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విద్యాలయం కోఆర్డినేటర్ బిల్లా రాజేందర్, అకాడమిక్ కౌన్సిలర్ కడకుంట్ల దశరథం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం నేరుగా ప్రవేశానికి ఇంటర్ పాస్ లేదా అందుకు సమానమైనటువంటి ఇంటర్మీడియట్ నేషనల్ స్కూల్ మరియు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ఆంధ్రప్రదేశ్ ఓపెన్‌స్కూల్ సొసైటీ, పాలిటెక్నిక్ మూడు సంవత్సరాల కోర్స్ మరియు ఐటిఐ, దూరి ఒకేషనల్, ఓఎ, ఈఈటి వంటి కోర్సులు పాసైనవారు డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశానికి అర్హులని పేర్కొన్నారు. బీఏ, బీకం, బీఎస్సీ ఆర్ట్స్ మరియు కంప్యూటర్ గ్రూప్‌లలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశం పొందుటకు ఈ నెల 16 లోపు ఫీజులు చెల్లిచుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 7569841724 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

వీడీసీ చెప్పిందే శాసనం

● గ్రామాల్లో పెరిగిపోతున్న వీడీసీల ఆగడాలు ● చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ప్రజలను ఇబ్బందులను గురి చేస్తున్న వీడీసీ సభ్యులు
● సర్పంచ్ ఉన్న వీడీసీ చెప్పినా మాటానే ఫైనల్ ●జిల్లా వ్యాప్తంగా ఒకే నెలలో 5 గ్రామాల్లో గ్రామ బహిష్కరణ ఘటనలు



డిచ్‌పల్లి తహసీల్దార్ ఎదుట కోరట్‌పల్లి, మైలారం వీడీసీ సభ్యులు బైండోవర్(ఫైల్)



రాంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 4: భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్ల దాటింది. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన రాజ్యంగాన్ని అభివర్ణించుకుంటాం గానీ ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో చట్టాన్ని తుంగలో తొక్కి గ్రామాభివృద్ధిల పేరిట ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు జిల్లాలో రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఒకే నెల పరిధిలోనే జిల్లాలో సుమారు 5 గ్రామాల్లో వీడీసీ సభ్యులు కొందరు కుటుంబాలను బహిష్కరణ సంఘటన జరిగాయి. దీని బట్టి గ్రామాల్లో వీడీసీల ఆధిపత్యం ఏ విధంగా జరుగుతుందో అద్దంపడుతుంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజా ప్రతినిధులను ఓటు హక్కుద్వార ఎన్నుకుంటాం. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులు ఉన్న వీడీసీ సభ్యులదే పెత్తనం జరుగుతోంది. వీడీసీలు కులాలపై ఆధిపత్యం చెలాయించడం, వారు చేసిన పనులకు మరియు వారి కులవృత్తులకు రేటు నిర్ణాయించడం, గ్రామాల్లో ఏదైనా వ్యాపారం చేసుకుంటే ఏటా డబ్బులు వీడీసీలకు చెల్లించడం జరుగు తోంది. కూల్‌డ్రింక్స్, బెల్ట్ షాపులను గ్రామాల్లో ఏర్పాటుకు ప్రోత్సహిస్తు వారి వద్ద నుంచి లక్షలాది రూపాయలు వేలం పాట ద్వారా సంపాదించి గ్రామాల వీడీసీ సభ్యులు గ్రామ అభివృద్ధి పేరుతో జల్సాలకు పాటుపడు తున్నారు. గ్రామంలోని మొరం, ఇసుక లాంటి వ్యాపారాలు టెండర్ల ద్వారా వ్యాపారాలు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సామాన్యులకు ఎలాంటి అవకాశాలు దక్కకుండా కొందరి చేతుల్లోకి చట్టాని తీసుకొని గ్రామాల్లో నిబంధనలు పెడుతున్నారు. ఇటీవల ధర్పల్లి మండలంలోని దుబ్బాక గ్రామంలో ఓపద్మశాలి కుటుంబానికి చెందిన సాగు భూమిని గ్రామంలో పశువుల మేపకం కోసం ఇవ్వాలని వీడీసీ సభ్యులు కోరడం ఆ కుటుంబం అందుకు తిరస్కరించడంతో కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణ వీడీసీ సభ్యులుచేశారు. అదే విధంగా డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో ఓచికెన్ సెంటర్ నిర్వాహణకు ఏడా దికి రూ.3లక్షల వీడీసీకి చెల్లించాలని డిమాండ్ చేయడం ఆ నిర్వాహకుడు దానికి అంగీకరించకపోవడంతో ఆయనను గ్రామంలో సాంఘిక బహి ష్కరణ చేశారు. ఆబాధితుడు పోలీసులను ఆశ్రయిం చాడు. జక్రాన్‌పల్లి మండలంలో రజకులను సాంఘిక బహిష్కరణ చేయడంతో ఆ ఘటన సైతం పోలీస్‌లకు ఫిర్యాదు అందింది. గత ఏడాది డిచ్‌పల్లి మండలం దూస్గాం గ్రామంలో దళితులు, గ్రామ వీడీసీ మధ్య వివాదం చెలరేగింది. ఆ విషయంలో అప్పటి ఆర్డీవో, ఏసీపీ, తహసీ ల్దార్‌లు గ్రామంలో ప్రజలతోనే గ్రామంలో మాట్లాడి సమస్య ను పరిష్క రించారు.

● వ్యాపారం చేసుకుంటే డబ్బులు ఇవ్వాల్సిందే

గ్రామాల్లో ఎవరైనా తమ సొంత వ్యాపారాలు చేసుకుంటే వీడీసీలకు ఏటా డబ్బులు చెల్లించాలిలేదంటే వారివ్యాపారం మూసివేస్తారు. లేదంటే సాంఘిక బహిష్కరణ చేస్తారు. గీత కార్మికులు కల్లుబట్టీల ద్వారా తమ వ్యాపారాలు చేస్తే గ్రామ వీడీసీలకు ఏటా డబ్బులు చెల్లించాలి లేదంటే జరిమానాలు విధిస్తారు.బెల్ట్‌షాపులు, కూల్ డ్రింక్స్, కోడి గుడ్ల వ్యాపారం ఇలా అన్ని రంగాల్లో వీడీసీ ల అధిపత్యం కొనసాగిసిస్తున్నారు.

● చట్టాన్ని చేతులోకి తీసుకుంటున్న వీడీసీలు

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు ఉన్న వారందరిని నామామత్రంగా చేసి వీడీసీలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రజలను స్వేచ్ఛను హరిస్తున్నారు.

చట్టాన్ని అతిక్రమించొద్దు

గ్రామాల్లో అభివృద్ధి పేరిట ఏర్పడిన వీడీసీ సభ్యులకు చట్ట బద్ధంగా ఏటువంటి గుర్తింపులేదని ప్రజల స్వేచ్ఛను ఏవరు హరిం చరాదని అలాంటి సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

- డిచ్‌పల్లి,ఎస్సై మహేశ్

సిరికొండలో ఇసుక అక్రమ రవాణా

సిరికొండ ఫిబ్రవరి 4: ఆదివారం వచ్చిందంటే గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు పండుగగా మారింది. సిరికొండ మండలంలో ఆదివారం వచ్చిందంటే గడ్కోల్, కొండూర్, మైలారం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుకు పండుగగా మారింది. ఎందుకంటే అధికారులు ఎవరి ఇళ్లల్లోకి వారు వెళ్లి పోతారు తమ పని తాము స్వేచ్ఛగా చేసుకోవచ్చనే పండుగగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు కలుగుతోంది. ప్రభుత్వానికి ఇసుక డబ్బులు చెల్లించకుండానే విక్రయించుకోవచ్చనే సంబరపడుతున్నారు. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గడ్కోల్, కొండూర్ గ్రామాల నుంచి ఇసుకను అక్రమంగా సిరికొండూర్‌కు తరలించారు. ప్రభుత్వానికి ఎలాంటి రాయల్టీని(పన్నులు)చెల్లించకుండా ట్రాక్టర్ల యజమానులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు.దీని వల్లప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం వాటిల్లుతోందని పలువురు అభిప్రాయడుతున్నారు. సిరికొండ మండలంలోని గడ్కోల్, కొండూర్ గడ్కోల్ గ్రామాల నుంచి ట్రాక్టర్ల యజమానులు పోలీస్,రెవెన్యూ అధికారుల అండగా విచ్చల విడిగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తాము ఎమ్మెల్యే మనుష్యులమని బెదిరిస్తున్నారు.అధికారులు మాత్రం ఇసుకను అక్రమంగా తరలించే వారికి సంపూర్ణ మద్దతుగా ఉండడం వల్ల ఎవరేం చేస్తారో చేసుకొండని ట్రాక్టర్ల యజమానులు విర్రవీగుతున్నారు.ఆదివారం ఉదయం నుంచి స్వేచ్ఛగా ఇసుకను తరలిస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.ఈ విషయంలో ఎవరు ఫోన్లు చేసిన సమాచారం అందించిన పోలీస్ అధికారులు గాని రెవెన్యూ అధికారులు స్పందించిన పాపాన పోలేదు. ఒక వేల స్పందించిన తమకేమి సంబంధం లేదన్నట్లు సమాధానం ఇవ్వడం దారుణంగా ఉంది. ప్రభుత్వానికి ఆదాయం సమాకూర్చే ఇసుక అక్రమ రవాణాను పట్టించుకోక పోవడం వల్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వందాలాది ట్రిప్పుల ఇసుకను ట్రాక్టర్ల యజమానులు అమ్ముకుంటే అధికారులు అమ్ముకుంటే ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి అధికారులే గండి కొట్టడం అంత మంచిది కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఇదే విషయంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు స్పందించక పోవడం చాలా బాధాకరమని గడ్కోల్, కొండూర్ గ్రామ యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్‌కు ఫోన్ చేసిన స్పందించక పోవడం వల్ల ఉపతహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు ఫోన్ చేస్తే స్పందించారు. కొండూర్,గడ్కోల్ గ్రామాల వారికి తాము ఎలాంటి ఇసుక పర్మిట్లను ఇవ్వలేదని చెప్పారు. అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులను కోరుతున్నాట్లు ఆయన చెప్పారు. ఈ విషయంలో తమకెలాంటి సంబంధం లేదని పోలీస్ అధికారులు చెపుతున్నారు. ఏదిఏమైనా అమ్యామ్యాలకు ఆశపడిన రెవెన్యూ, పోలీస్ అధికారుల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వేలాది రూపాయల అర్థికనష్టం చేకూర్చిన వారయ్యారు. ఇదే విషయలాన్ని ఎస్సై రమేష్ దృష్టికి తీసికెళ్లగా పై రెండు గ్రామాల నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు తెలియదని తప్పించుకున్నారు. గ్రామాల నుంచి ఫిర్యాదులు అందితే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని మాత్రం సమాధానం చెప్పి ఎస్సై చేతులు దులుపుకున్నారు.



ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

మహిళ సాధికారిత కేవలం బీజేపీతోనే సాధ్యం

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌సూర్యనారాయణ



మాట్లాడుతున్న ధన్‌పాల్‌సూర్యనారాయణ

ఖిల్లా , ఫిబ్రవరి 4 : మహిళ సాధికారిత కేవలం బీజేపీతోనే సాధ్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌సూర్యనారాయణ అన్నారు. ఆదివారం బీజేపీ మహిళ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన శక్తివందన్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీజాతి స్వేచ్ఛ, సమానత్వం హక్కుల కోసం మహిళల సాధికారిత కోసం అనాది కాలం నుంచి ఎన్నో ఉద్యమాలు అణచివేతలు చూస్తువస్తున్నామని అన్నారు. అలాంటి మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడింపంచడం ఒక బీజేపీతోనే సాధ్యమన్నారు. మహిళ సాధికారిత అంటే ఒక రోజు మహిళ దినోత్సవం పేరుతో గౌరవించి మరుసటి రోజు వారిని పట్టించుకోక పోవడం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అందిస్తుందన్నారు.ఉచిత గ్యాస్‌సిలిండర్లు, జన్‌ధన్‌అకౌంట్, స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లు నిర్మాణం, ముద్రలోన్, సుకన్యా సమృద్ధి యోజన, పోషక్‌మహా ఇలాంటివి అనేక సంక్షేమ పథకాలు బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో తెలంగాణా శక్తిఅభియాన్ ఇన్‌చార్జీ ఆకులవిజయ, జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి, మహిళ మోర్చా పార్లమెంటు ఇంచార్జీ స్రవంతి రెడ్డి,నాయకులు భోగశ్రావణి, ప్రవళిక,పల్లెగంగారెడ్డి,పెద్దోళ్లగంగారెడ్డి ఉన్నారు.

బొమ్మతుపాకీతో విద్యార్థుల హల్‌చల్

ఖిల్లా , ఫిబ్రవరి 4 : నగరంలో కొందరు విద్యార్థులు బొమ్మతుపాకి (లైటర్ గన్‌తో) హల్‌చల్ చేసిన ఘటన ఐదవ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని మినీ ట్యాంక్ వద్ద శనివారం రాత్రి జరిగింది. విద్యార్థులు గంజాయి సేవించి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. రాత్రివేళల్లో నగర ప్రజలు సేదదీరడానికి వచ్చే వారిని భయభ్రాంతులకు గురి చే సే అవకాశాలు ఉండడంతో ప్రజలు భయపడుతున్నారు. పోలీసులు గట్టిబందోబస్తు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. నగరంలో బొమ్మతుపాకీలతో యువకులు హల్‌చల్ చేస్తూ ఇతరులను భయపెట్టిన ఘటనలు ఇదివరకు ఎన్నో జరిగినా పోలీసులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో అవి రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటికైనా పోలీసులు ఆక తాయి యువకుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. బొమ్మతుపాకితో మినిట్యాంక్ బండ్‌పై హల్‌చల్ చేసిన విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించి సీరియస్ వార్నింగ్ ఇచ్చి వదిలివేసినట్లు సమాచారం.

చేపలు పట్టడానికి వెళ్లి జాలరి మృతి

నవీపేట,ఫిబ్రవరి4: నిజామాబాద్ మండలం పాల్దాకు చెందిన మెట్‌పల్లి చిన్న బాబన్న(48)అనే జాలరి చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో మునిగి మృతి చెందాడని ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక పెద్ద వాగులో బాబన్న చేపలు పట్టడానికి వెళ్లాడని, వాగులో కాళ్లకు నాచు చుట్టుకోవడంతో నీటిలో మునిగి మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగుల మందు పిచికారీలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



అజాగ్రత్తగా పురుగులమందు పిచికారి చేస్తున్న రైతు



పురుగుల మందు పిచికారిలో జాగ్రత్తలు పాటిస్తున్న రైతులు

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 4: పంటపొలాలకు పురుగులు, గడ్డిమందులు పిచికారి చేసేసమయాల్లో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు.మందుల పిచికారిలోజాగ్రత్తలు పాటించకపోతే ప్రాణాలకు ప్రమాదం ఉంటోందని అన్నారు. మందులపిచికారి చేసేసమయంలో చేతులకు గ్లౌజులు వేసుకోవాలని, మొఖానికి ముక్కును కప్పుకునే విధంగా మాస్కులతోగాని టవల్‌తోగాన కప్పుకోవాలన్నారు.మందు పిచికారి సమయాల్లో చేతులు పైకెత్తి స్ప్రే చేయాల్సివస్తుంది. ఈ కారణంగా క్రిమిసంహారకమందులు శరీరంపైపడే అవకాశం ఉంటోందని ఈవిషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పురుగుమందుల డబ్బాలను నోటితో తీయరాదని, చేతులతో కలవద్దని, పిచికారి సన్నగా పడేవిధంగా చూసుకోవాలని సూచిస్తున్నారు. మందుపచికారి సమయంలో ఏదైనా తినడంగాని, తాగడం, పొగతాగడంగాని చేయకూడదని, గాయాలున్న చేతితో స్ప్రే చేయొద్దని, పిచికారి పూర్తికాగానే మందు డబ్బాను ఎవరు తిరగనిచోట పడవేయాలి.లేదా పాతిపెటాలని పనిపూర్తికాగానే ఇంటికివెళ్లి స్నానంచేయడంతో పాటే స్ప్రేచేస్తున్న సమయంలో వేసుకున్నదుస్తులకు క్రిమిసంహారక మందు పడవచ్చు జాగ్రత్తగా ఉతుక్కోని తగుజాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు,కూలీలకు వ్యవసాయాధికారులు సూచలు చేస్తున్నారు.

రైతాంగ సమస్యలపై ఉద్యమాలు చేద్దాం

● అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బోధన్ రూరల్, ఫిబ్రవరి 4 : దేశంలో నేడు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున రైతాంగ ఉద్యమాలను చేద్దామని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని తాలూక రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోధన్ ప్రాంతంలో మన సంఘం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఫ్యాక్టరీ భూములను ప్లాంటేషన్ కార్మికులకు ఇవ్వాలనిడిమాండ్‌చేశారు. సింగూరు నీళ్ల ఇందూరు హక్కు అని పేర్కొన్నారు. తెలంగాణ సాధనకై మలిదశ ఉద్యమంలో ముందుండి పోరాటం చేశామని, ఉద్యమ సమయంలో చేసిన వాగ్దానాలు అమలు చేయకపోగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను లేకుండా చేస్తే ఆ పార్టీనే తెలంగాణ ప్రజలు బొందపెట్టారన్నారు. ఇప్పుడు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ కార్పొరేట్‌కు అనుకూలంగా రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, దేశంలో రైతు ఐక్య ఉద్యమాలను చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సురేష్, గంగాధర్, నాయకులు గంగాధర్, నాగన్న, పార్వతి, రాజేశ్వర్, పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, మల్లేష్, సీతారాం, గంగారాం, సలీం, శంకర్, బాలయ్య, నాగమణి తదితరులు ఉన్నారు.


సీవోఈ పరీక్షకు హాజరైన విద్యార్థులు

ప్రశాంతంగా ముగిసిన సీవోఈ ప్రవేశ పరీక్ష

పెద్ద కొడప్‌గల్, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సీవోఈ (సెంట్రల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉన్నత విద్య చదువుల కోసం నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షకు 248 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 232 మంది హాజరైనట్లు, 16 మంది గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ మీనాక్షి తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ మీనాక్షి మాట్లాడుతూ సీవోఈ పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు తరువాత చదువుల కోసం ఈ ప్రవేశ పరీక్ష ఉంటుందని మీనాక్షి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



నసురుల్లాబాద్, ఫిబ్రవరి 4: నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల కొచ్చెరి మైసమ్మ ఆలయలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కాకుండా వివిధ మండలాల భక్తులు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం కొచ్చెరి మైసమ్మ తల్లి అని అన్నారు. అనంతరం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సహా పంక్తి భోజనాలు చేశారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.


పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

పండరిపూర్‌కు పాదయాత్రగా వెళ్లిన భక్తులు

గాంధారి, ఫిబ్రవరి 4: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పండరిపూర్‌కు భక్తులు ఆదివారం గాంధారి భోగేశ్వర ఆలయం నుంచి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణం ఎల్లప్పుడు అనుకూలంగా ఉంటూ పంటలు బాగా పండాలని ప్రతీ సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా పండరిపూర్‌కు భక్తులు బయలుదేరి పాదయాత్రగా వెళ్లారు. వీరికి మార్గమధ్యలో వివిధ గ్రామాల ప్రజలు అల్పాహారంను ఏర్పాటు చేస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజులు, కారోబార్ మూర్తి, రమేష్‌రావ్, మోహన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జీగా విజయ్‌భాస్కర్‌రెడ్డి

బిచ్కుంద, ఫిబ్రవరి 4: జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని లోక్‌సభ ఎన్నికలలో భాగంగా జుక్కల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జీగా కే.విజయ్ భాస్కర్‌రెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా తనకు అవకాశం ఇచ్చిన తెలంగాణ ఇన్‌చార్జ్ సురభి ద్వివేది, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుకు, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ రామర్తి గోపి, ప్రతాప్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని భాస్కర్‌రెడ్డి తెలిపారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల శిలాఫలకం ధ్వంసం



కాచాపూర్‌లో శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దృశ్యం

భిక్కనూరు, ఫిబ్రవరి 4: మండలంలోని కాచాపూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి ధ్వంసం చేసినట్లు మాజీ ఎంపీపీ తోగరి సుదర్శన్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల శిలాఫలాకాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటని, దీనికి కారణమైన వారిని పోలీసులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు లు పాల్గొన్నారు.

CLASSIFIEDS

BUSINESS OFFER

★ Sri Avani Eco-life Pvt. Ltd. తక్కువ పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించండి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బయోడిగ్రేడబుల్ కవర్లను మార్కెటింగ్ చేయుటకు మండలాల వారిగా డీలర్లు కావలెను. Ph:9493786468 / 6301041696. AJH-13344



పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-

కామారెడ్డి : 9985411453

కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం

- ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలి
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి


సదాశివనగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 4: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఎల్లారెడ్డి మండలంలోని కార్యకర్తలతో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలు ప్రజలకు వివరించాలని పార్లమెంట్ ఎన్నికలలో జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, గతంలో జరిగిన లోపాలను వచ్చే ఎన్నికల్లో జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వాల వైఫల్యం గురించి గతంలో చేసిన పార్టీల అవకతవకల గురించి ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణ తార, మండల అధ్యక్షుడు ఎస్ఎన్‌రెడ్డి, పీకే నరేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలు సన్నద్ధం కావాలి

సదాశివనగర్: త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని కామారెడ్డి ఎమ్మెల్యే, బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కార్యకర్తల ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలకు ఇప్పటి నుంచే ప్రతీ బీజేపీ కార్యకర్త సైనికుడిలా కార్యాచరణలు సిద్ధం చేస్తూ పార్టీ బలోపేతానికి బాగా కష్టపడి పని చేయాలని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ యొక్క గొప్పతనం భారతదేశ అభివృద్ధిలో తాను పోషిస్తున్న పాత్రను ప్రతీ వ్యక్తికి వివరించి జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ కైవసం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నేతను గెలిపించాలి

రామారెడ్డి: జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నేతను భారీ మెజార్టీతో గెలిపించాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ప్రసాద్, నరేష్, శ్రీనివాస్, గంగాధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన కౌన్సిలర్


టెక్రియాల్‌లో నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 4: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామమైన టెక్రియాల్ గ్రామానికి చెందిన భూమిని స్థానిక కౌన్సిలర్ తన పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఆరోపిస్తూ గ్రామస్థులు టెక్రియాల్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అల్కాహాల్ ఫ్యాక్టరీకి సంబంధించిన భూమిని ఓ ప్రైవేట్ కంపెనీ కొనుగోలు చేసిందని తెలిపారు. గత కొన్ని వందల సంవత్సరాలుగా గ్రామంలో ఫ్యాక్టరీ నడవడంతో తమ గ్రామానికి కొంత భూమిని ఇవ్వాలంటూ గ్రామస్థులు కోరడంతో ప్రైవేట్ ఫ్యాక్టరీకి చెందిన యాజమాన్యం 2007లో గ్రామానికి చెందిన అప్పటి సర్పంచ్, ప్రస్తుత 13వ వార్డు కౌన్సిలర్ శంకర్‌రావు, ఎంపీటీసీ సభ్యుడైన కుంటి అంజనేయులు పేరు మీద మూడు ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిందని తెలిపారు. తర్వాత కాలక్రమంగా ఆ భూమిని గ్రామంలోని నిరుపేదలైనటువంటి బీడీ కార్మికులకు, మరికొంత మంది నిరుపేద వ్యక్తులకు 45 గజాల చొప్పున భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగా మిగిలిన 1600ల గజాల భూమిని శంకర్‌రావు భార్య, ఎంపీటీసీ సభ్యుడైన కుంటి అంజనేయులు భార్య పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. దీనిపై గత 15 సంవత్సరాలుగా విన్నవిస్తున్న పట్టించుకోవడం లేదని తెలిపారు. భూమి ఇవ్వడానికి మాజీ ఎంపీటీసీ కుంటి అంజనేయులు ఒప్పుకున్న ప్రస్తుత కౌన్సిలర్ శంకర్‌రావు తాను భూమి ఇవ్వనంటూ మొండికేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించిన భూమిని గ్రామస్థుల సమక్షంలో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

రాజకీయాలకు అతీతంగా కుల సంఘాలను కొనసాగిద్దాం

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 4: రాజకీయాలకు అతీతంగా కుల సంఘాలను కొనసాగిద్దామని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లె రమేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డులో గల రేణుక ఎల్లమ్మ ఫంక్షన్‌హాల్‌లో గౌడకులస్థుల జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పల్లె రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బాలార్జునగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా లింగాగౌడ్, కోశాధికారిగా రామచంద్రగౌడ్, ఉపాధ్యక్షులుగా శంకర్‌గౌడ్, నర్సాగౌడ్, యాదాగౌడ్, భూమాగౌడ్, దశాగౌడ్, కార్యదర్శులుగా నాగరాజుగౌడ్ తదితరులతో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అగ్రకులాల నాయకులకు తొత్తులుగా ఉండేవారిని రాజకీయంగా ఎదగనిస్తూ గౌడ కులస్థులను అణగతొక్కుతున్నారని, మన కులంలో నుంచే ఇద్దరు ఓ పార్టీలో ఉంటే, మరో ఇద్దరు మరో పార్టీలో ఉంటూ కలిసి ఉండడం లేదని దీంతో రాజకీయంగా మనం ఎదగలేకపోతున్నామన్నారు. మన కులవృత్తి అయిన కల్లు అమ్మకాన్ని బూచీగా చూపెడుతూ మనలని


ఏర్పాటైన జిల్లా గౌడ సంఘం కార్యవర్గం

రాజకీయంగా ఎదగనివ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణగౌడసంఘం అధ్యక్షుడు గోపీగౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షుడు నర్సాగౌడ్, మండలాల అధ్యక్షులు నారాగౌడ్, నర్సాగౌడ్, పరీద్‌పేట రమేష్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు ఎంజీ వేణుగోపాల్‌గౌడ్, ఎం.సంఘగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 4: బాన్సువాడ పట్టణ కేంద్రంలో ఈ నెల 7న నిర్వహించబోయే బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో 10న మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కార్యకర్తలు తమతమ అభిప్రాయాలను తెలపవచ్చన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ ఏర్వల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పాతబాలకృష్ణ, మండలాధ్యక్షుడు మోహన్‌నాయక్, ఏఎంసీ చైర్మెన్ నెర్రె నర్సింలు, మున్సిపల్ వైస్ చైర్మెన్ జుబేర్, సీనియర్ నాయకులు ఏజాస్, పిట్ల శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

మారుమోగిన సాయినాథుని నామస్మరణ

మద్నూర్, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం సాయినాథుని నామస్మరణ మారు మోగింది. ప్రతీ ఏడాది పుష్య మాసంలో మద్నూర్ సాయిబాబా ఆలయం నుంచి నెమ్లి సాయిబాబా ఆలయానికి భక్తులు పాదయాత్రగా వెళతారు. అందులో భాగంగా మద్నూర్ గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి విజయ్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రకాష్ ఆధ్వర్యంలో భక్తులు కాలినడకన బయలుదేరి వెళ్లారు. తెల్లవారు జాము నుంచే ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. సుమారు వెయ్యి మందితో వెళ్లారు. ప్రధాన వీధులు గాంధీచౌక్, రథ్‌గల్లీ గుండా సాయి నామస్మరణతో తరలివెళ్లారు. మేనూర్, డోంగ్లీ గ్రామాలలో భక్తుల కోసం అక్కడి భక్తులు అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆర్టీసీ బస్సులో మద్నూర్‌కు చేరుకున్నారు. ప్రతీ ఏడాది నిర్వహిస్తున్న పాదయాత్రకు భక్తులు పెరగడంతో ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేయడానికి ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఏడాది అల్పాహారం ఇక్కడే చేసేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు.


సాయి ఆలయానికి పాదయాత్రగా వెళుతున్న భక్తులు

చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు

- సీఐ సత్యనారాయణగౌడ్


విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న సీఐ సత్యనారాయణగౌడ్

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 4: చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు దక్కుతుందని బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సాయికీర్తి జూనియర్ కళాశాలలో ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీజీసెట్ మోడల్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సీఐ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేయడం అభినందనీయమన్నారు. పిల్లలు మొబైల్ వాడకానికి దూరంగా ఉండాలని, కంటి సమస్యలు, మానసిక రుగ్మతలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ వ్యవస్థాపకుడు సంతోష్, సాయిలు, సాయికుమార్, గోపాల్ తదితరులున్నారు.

రూరల్ సీఐకి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నసురుల్లాబాద్: బాన్సువాడ సీఐగా బాధ్యతలు చేపట్టిన రూరల్ సీఐ సత్యనారాయణ గౌడ్‌ను నసురుల్లాబాద్ మండల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి సన్మానించి, ప్రత్యేక శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ అరిగే పాయిలు, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు అయినాల లింగం, మండల మైనార్టీ అధ్యక్షుడు యూసుఫ్, మాజీ సర్పంచ్ శాంతయ్య, మాజీ ఎంపీటీసీ శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు, సాయిగౌడ్, నరేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మైసమ్మ తల్లి ఆలయంలో పూజలు

నిజాంసాగర్, ఫిబ్రవరి 4: మైసమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గోర్గల్ బేడీల మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు మాగి షుగర్ ఫ్యాక్టరీలో ఆధ్వర్యంలో పండుగను నిర్వహించారు. ఉదయం బోనాలు, ప్రత్యేక పూజల అనంతరం ఓడి బియ్యం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీయేటా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వివరించారు.


బస్టాండ్ ఆవరణను పరిశీలిస్తున్న డిపో మేనేజర్

బస్టాండ్‌ను సందర్శించిన డిపో మేనేజర్

నిజాంసాగర్, ఫిబ్రవరి 4: నిజాంసాగర్ బస్టాండ్‌ను ఆదివారం బాన్సువాడ డిపో మేనేజర్ సరితాదేవి పరిశీలించారు. ఎమ్మెల్యే నిధులు రూ.20 లక్షలతో బస్టాండ్ ఆవరణలో ప్రజా అవసరాల నిమిత్తం నిర్మించనున్న మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే లక్ష్మీకాంత్‌రావు, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా నిర్వహించనున్నారు. అందుకోసం ఏర్పాట్లు పరిశీలించినట్లు వివరించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నామన్నారు.

దామరంచలో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బీర్కూర్, ఫిబ్రవరి 4 : మండలంలోని దామరంచ గ్రామ శివారులోని మంజీరా నది నుంచి ఆదివారం తెల్లవారు జామున అక్రమంగా ట్రాక్టర్‌లలో ఇసుక తరలిస్తున్నారు. స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఈ మేరకు ఆర్ఐ సురేందర్‌రెడ్డి దామరంచ గ్రామానికి చేరుకుని ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌ను బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి పోలీసులకు స్వాధీనపరిచారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ హెచ్చరించారు.

అసెంబ్లీ యూత్ ఇన్‌చార్జీల నియామకం

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 4: పార్లమెంట్ ఎన్నికలు త్వరలో జరగనున్నందున జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలోని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జీలను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. జహీరాబాద్ పార్లమెంట్ స్థానం గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పలువురు ముఖ్యనేతలకు బాధ్యతలను అప్పగిస్తోంది. ఇప్పటికే లోక్‌సభ ఇన్‌చార్జీలను నియమించగా యూత్ కాంగ్రెస్ విభాగానికి చెందిన పలువురు నాయకులను ఆయా అసెంబ్లీ ఇన్‌చార్జీలను సైతం నియమించింది. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ అసెంబ్లీ నియోజకవర్గాలకు యువత ఓట్లను ఆకర్షించేందుకై యూత్ ఇన్‌చార్జీలను ఆ పార్టీ నియమించింది. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎండీ ఇలియాస్, ఎల్లారెడ్డి ఇన్‌చార్జీ శివలాల్ రాథోడ్, బాన్సువాడ ఇన్‌చార్జీ మధుసూదన్‌రెడ్డి, జుక్కల్ ఇన్‌చార్జీ విజయభాస్కర్‌రెడ్డి, ఆందోల్ ఇన్‌చార్జీ నాగరాజు, జహీరాబాద్ ఇన్‌చార్జ్ ఉదయ్‌రెడ్డిలను నియమించారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

విజయవంతం చేయాలి

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 4: ఖమ్మంలో ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహించే టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు హన్మండ్లు అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందుకు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అంతరాలు లేని విద్య అందించాలని, పేదలు ధనికులు అనే తారతమ్యం లేకుండా పిల్లలందరు ఒకే రకమైన విద్యాలయాల్లో చదివేందుకు కృషి చేయాలనే లక్ష్యంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. సమసమాజ స్థాపన ఒక విద్య ద్వారా మాత్రమే సాధ్యమని, అటువంటి విద్య నేడు అంగడి సరుకుగా మారి ఉన్నవారికి ఒక రకంగా లేని వారికి ఒక రకంగా అందుతుందని అన్నారు. ప్రభుత్వం అంతరాలు లేని విద్యను అందించాలని పిలుపునిస్తూ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రమణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, అనిల్‌కుమార్, నాగభూషణం, మహేందర్‌రెడ్డి, నలినీదేవి, లింగం, నరేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	- హనుమాన్
శాంతి	- గుంటూరు కారం
ప్రియా 70	- అంబాజీపేట మ్యారేజ్
ప్రియా 35	- కిస్మత్

బాన్సువాడ

మహేశ్వరి	- అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్
వెంకటేశ్వర	- హనుమాన్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

